క్లుప్తంగా

భానుడి భగభగలు



జంగారెడ్డిగూడెంలో నిర్మానుష్యంగా ఉన్న రోడ్డు

జంగారెడ్డిగూడెం : ఏప్రిల్ రెండవ వారంలోనే భానుడు ప్రతాపాన్ని చూపిస్తున్నారు. 40 డిగ్రీలకు పైబడి ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. దీనికి తోడు వేడిగాలులు కూడా వీయడంతో రోడ్లన్నీ నిర్మానుష్యంగా మారుతున్నాయి. పట్టణంలో మంగళవారం 43 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. దీంతో ప్రధాన రోడ్లన్నీ నిర్మానుష్యంగా మారాయి. అత్యవసర పనులు నిమిత్తం వచ్చిన వారు తప్ప జనసంచారం కానరాలేదు. విద్యాశాఖ ఒంటి పూట బడులు నిర్వహిస్తున్నా పాఠశాలల వేళలు ముగిసే సమయం మధ్యాహ్నం కావడంతో ఎండ వేడిమికి విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు.

నిత్యాన్నదాన ట్రస్ట్‌కు విరాళం

ద్వారకాతిరుమల : శ్రీవారి నిత్యాన్నదాన ట్రస్ట్‌కు తాడేపల్లిగూడెంకు చెందిన భోగవిల్లి రమేష్ మంగళవారం రూ. 1,00,116 విరాళంగా అందజేశారు. ముందుగా ఆయన సతీసమేతంగా స్వామి, అమ్మవార్లను దర్శించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నిత్యాన్నదాన కార్యాలయంలో ఈ విరాళాన్ని జమచేయగా, దాతకు ఆలయ సూపరింటెండెంట్ రమణరాజు విరాళం బాండ్ పత్రాన్ని అందించారు.

అన్నసమారాధన

ద్వారకాతిరుమల : శ్రీరామనవమి ఉత్సవాల ముగింపును పురస్కరించుకుని స్థానిక చెరువు వీధిలో మంగళవారం భారీ అన్నసమారాధన నిర్వహించారు. ముందుగా ఉత్సవ కమిటీ సభ్యులు సీతారామ, లక్ష్మణ, ఆంజనేయ స్వామివార్లకు విశేష పూజలు నిర్వహించారు. అనంతరం అన్నసమారాధనను ప్రారంభించారు. ఇందులో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని, స్వామివారి అన్నప్రసాదాన్ని స్వీకరించారు.

నేడు ఈబీసీ నేస్తం ప్రారంభం

కొయ్యలగూడెం: ఈబీసీ నేస్తం కార్యక్రమాన్ని ఎమ్మెల్యే తెల్లం బాలరాజు చేతుల మీదుగా బుధవారం ప్రారంభిస్తున్నట్లు ఎంపీడీవో కేఆర్ఎస్ కృష్ణ ప్రసాద్ పేర్కొన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో ఉదయం 10 గంటలకు నిర్వహించే కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరుకానున్నట్లు తెలిపారు.

లేగ దూడల ప్రదర్శన పోటీలు

కొయ్యలగూడెం : రాజవరం గ్రామంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో మంగళవారం పశు ప్రదర్శన, లేగ దూడల పోటీల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా విద్యా, వైద్య స్టాండింగ్ కమిటీ సభ్యురాలు జెడ్పీటీసీ దాసరి శ్రీలక్ష్మి మాట్లాడుతూ వైఎస్సార్ పశు సంచార ఆరోగ్య సేవతో దేశంలో ఎక్కడా లేనివిధంగా పశువులకు సేవలు అందిస్తున్నామన్నారు. అనంతరం పోటీలలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలలో నిలిచిన లేగ దూడల పశు పెంపకందారులకు బహుమతి ప్రదానోత్సవం వచేశారు. పశుసంవర్ధక శాఖ కార్యనిర్వహణాధికారి జి.ఏసురత్నం, జంగారెడ్డిగూడెం సహాయ సంచాలకులు డాక్టర్ పీఎస్‌వీ శేఖర్ దొర, పశువైద్యాధికారులు పి.అపురూప, శ్రీనివాస్ భీమేశ్వరరావు, సర్పంచ్ ఏలేటి చిన్న తుక్కయ్య, ఉప సర్పంచ్ సుబ్బారావు, తమ్మిర్తి బ్రహ్మయ్య పాల్గొన్నారు.

కూలీల హాజరుశాతం పెంచాలి

లింగపాలెం : ఉపాధి హామీ పనులకు కూలీల హాజరుశాతం మరింతగా పెంచాలని డ్వామా పీడీ అరవపల్లి రాము ఉపాధి సిబ్బందికి ఆదేశించారు. మంగళవారం మఠంగూడెంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈమేరకు కూలీల హాజరును పీడీ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూలీల మస్టర్‌లో అవకతవకలు జరిగితే సహించేది లేదని హెచ్చరించారు. అనంతరం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధి హామీ పథకం పనులపై పీడీ సిబ్బందితో సమీక్షించారు.

తాగునీటి బోరు ప్రారంభం

జంగారెడ్డిగూడెం రూరల్ : శ్రీనివాసపురం బాబ్జీనగర్‌లో ఇన్‌ఛార్జ్ సర్పంచ్ పోల్నాటి శ్రీనివాసరావు ఏర్పాటు చేసిన మంచినీటి బోరును జెడ్పీటీసీ పోల్నాటి బాబ్జీ ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ఎక్కడా మంచినీటి సమస్య తలెత్తకుండా ప్రభుత్వం ఎప్పటికప్పుడు చర్యలు చేపడుతుందని అన్నారు.

పూలే ఆశయ సాధనకు కృషి చేయాలి

- చింతలపూడి ఎమ్మెల్యే వీఆర్ ఎలీజా
- ఘనంగా మహాత్మ జ్యోతిబా పూలే జయంతి



జంగారెడ్డిగూడెంలో పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే ఎలీజా, పార్టీ నేతలు

జంగారెడ్డిగూడెం : మహాత్మ జ్యోతిబా పూలే ఆశయాలను సాధించడానికి ప్రజలంతా ముందుకు రావాలని చింతలపూడి ఎమ్మెల్యే వీఆర్ ఎలీజా పిలుపునిచ్చారు. మహాత్మ జ్యోతిబా పూలే 197వ జయంతి వేడుకలు స్థానిక చింతలపూడి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో పట్టణ వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు పీపీఎస్ చంద్రరావు ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎలీజా పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఏలూరు రోడ్‌లోని ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఉన్న పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎలీజా మీడియాతో మాట్లాడుతూ ఆనాడు సమాజంలో ఉన్న అసమానతలు, దురాచారాలను ఉద్యమాల ద్వారా పోరాడి సాధించిన ఘనత పూలేకు దక్కుతుందన్నారు. పూలే ఉద్యమాలను డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఆదర్శంగా తీసుకుని ఆయన కూడా అనేక ఉద్యమాలు నడిపారని గుర్తుచేశారు. అలాగే పూలే భార్య సావిత్రీ భాయి పూలే కూడా తన భర్త అడుగుజాడల్లోనే నడిచి స్త్రీ జనోద్ధరణ ఉద్యమంలో పాల్గొన్నారని తెలిపారు. అటువంటి గొప్ప ఆదర్శ మూర్తి పూలేను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ బత్తిన లక్ష్మి, వైస్ చైర్మన్ ముప్పిడి అంజి, వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకులు, పామర్రు నియోజకవర్గ పరిశీలకులు మండవల్లి విజయసారధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ రీజియన్ చైర్‌పర్సన్ వందనపు సాయిబాల పద్మ, జిల్లా యూత్ అధ్యక్షులు పి.గిరిబాబు, మండల పార్టీ అధ్యక్షుడు వామిశెట్టి హరిబాబు, షేక్ కార్పొరేషన్ డైరెక్టర్ షేక్ అక్బర్, కౌన్సిలర్‌లు ఉగ్గం దుర్గాప్రసాద్, నేకూరి కిషోర్, చిటికెల అచ్యుత రామయ్య, లోకవరపు వెంకటేశ్వరరావు, పార్టీ నాయకులు బత్తిన చిన్న, గురజాల పార్థసారధి, సొసైటీ డైరెక్టర్ చిప్పాడ వెంకన్న, పి.త్రిమూర్తులు, ఇర్ల శ్రీనివాస రెడ్డి, యడ్లపల్లి వెంకటేశ్వరరావు, కవి, తదితరులు పాల్గొన్నారు. పట్టణంలోని బార్ అసోసియేషన్ హాల్ నందు మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు నిర్వహించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు అచ్యుత శ్రీనివాసరావు మాట్లాడుతూ, జాతి వివక్షతపై దేశంలో మొట్టమొదట పోరాడిన సామాజిక వేత్త జ్యోతిరావు పూలే అని అన్నారు. సమావేశంలో సీనియర్ న్యాయవాది టీఎస్ఎన్. మూర్తిని బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సత్కరించారు. స్థానిక జిల్లా బాలుర ఉన్నత పాఠశాలలో పూలే దంపతుల విగ్రహాలకు ఇన్‌ఛార్జ్ ప్రధానోపాధ్యాయులు సుధాకర రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు.



గుణ్ణంపల్లిలో పూలేకు నివాళులర్పిస్తున్న బీసీ చైతన్య సమితి నాయకులు



కొయ్యలగూడెంలో జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసిన ప్రజాప్రతినిధులు

ఏపీ బీసీ చైతన్య సమితి ఆధ్వర్యంలో...

ద్వారకాతిరుమల : మండలంలోని గుణ్ణంపల్లి గ్రామంలో జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు ఏపీ బీసీ చైతన్య సమితి ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా చైతన్య సమితి జిల్లా అధ్యక్షుడు యడ్లపల్లి నటరాజు, గోపాలపురం నియోజకవర్గ అధ్యక్షులు ఎర్రగొల్ల యేసు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఏపీబీసీ చైతన్య సమితి ఉంగుటూరు నియోజకవర్గ అధ్యక్షులు సతీష్, తాళ్ల సుబ్బారావు, చిన్నశ్రీను తదితరులున్నారు.

నవయుగ వైతాళికుడు పూలే

కొయ్యలగూడెం : అవిభాజ్య భారతావని నవయుగ వైతాళికుడు మహాత్మ జ్యోతిరావు పూలే అని సర్పంచ్ ముప్పిడి విజయకుమారి పేర్కొన్నారు. బీసీ చైతన్య సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం పూలే జయంతిని అశోక్ నగర్ రోడ్డులో ఉన్న పూలే విగ్రహం వద్ద నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ అఖిలపక్ష రాజకీయ పార్టీల ఆధ్వర్యంతో పాటు స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో పూలే జయంతి వేడుకలు నిర్వహించారు. వెలగల దుర్గారావు, మలిశెట్టి కేసు బాబు, రాచూరి మాధవ్, తాడి గడప ఆంజనేయరాజు, గొలిశెట్టి ప్రసాద్, పూలపల్లి రవి, ఎస్ఎస్ శివాజీ గణేష్, బూసి త్రిమూర్తులు, మడుతూరి శ్రీను, సర్వేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో...

కామవరపుకోట : స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రాజనీతిశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో మంగళవారం మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి నిర్వహించారు. పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఇన్‌ఛార్జ్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె.రవీంద్రబాబు మాట్లాడుతూ మహిళల విద్యాభివృద్ధికి మార్గదర్శి, స్ఫూర్తి ప్రదాత అని, కుల వివక్షత నిర్మూలన కోసం ఎంతగానో కృషి చేశారని పూలే సేవలను కొనియాడారు. అధ్యాపకులు ధారావతు మల్లేష్, ఎం.మల్లేశ్వరరావు, డాక్టర్ జి.శ్రీనివాసరావు, వి.శ్రీనివాస్, ఎ.హర్షవర్ధని తదితరులు పాల్గొన్నారు.

పూలే ఆశయాలకు కట్టుబడి ఉండాలి

చింతలపూడి : మహాత్మ జ్యోతీబా పూలే ఆశయాలకు ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉండాలని పలువురు బీసీ ఉద్యోగ సంఘ నాయకులు పిలుపునిచ్చారు. జ్యోతీబా పూలే జయంతిని మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. బీసీ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో వివిధ రాజకీయ పార్టీల నేతలు, ప్రజా సంఘాల నాయకులు మేడబడి వద్ద ఉన్న పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో బీసీ ఉద్యోగుల సంఘం ఉపాధ్యక్షులు బి.శ్రీనివాసరావు, జిల్లా ఉద్యోగుల సంఘం కార్యదర్శి కోడూరి శ్రీనివాసరావు, మండల కార్యదర్శి చెంచమరాజు, లోక్‌సత్తా నాయకులు ఆర్నేపల్లి అప్పారావు, ఎంవీ అప్పారావు, బీఎస్ఎన్ రాజు, దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

దేవదాయ శాఖ కమిషనర్‌ను కలసిన ఈఓ



రాష్ట్ర దేవదాయశాఖ కమిషనర్‌కు వేద ఆశీర్వచనాన్ని అందజేస్తున్న అర్చకులు

ద్వారకాతిరుమల: రాష్ట్ర దేవదాయ ధర్మాదాయ శాఖ నూతన కమిషనర్ ఎస్.సత్యన్నారాయణను వెలగపూడిలోని ఆయన కార్యాలయంలో ద్వారకాతిరుమల చినవెంకన్న దేవస్థానం ఈఓ వేండ్ర త్రినాధరావు మంగళవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఉద్యోగ బాధ్యతలు స్వీకరించిన కమిషనర్‌కు శ్రీవారి దేవస్థానం అర్చకులు వేద ఆశీర్వచనాన్ని పలుకగా, ఈఓ త్రినాధరావు స్వామివారి మొమెంటోను, ప్రసాదాలను అందజేశారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్ర గాయాలు

ద్వారకాతిరుమల: మండలంలోని సూర్యచంద్రరావుపేట వద్ద మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు తీవ్ర గాయాలపాలయ్యారు. స్థానికుల కథనం ప్రకారం. విజయవాడకు చెందిన ఇద్దరు యువకులు స్కూటీపై ద్వారకాతిరుమలకు వస్తున్నారు. ఘటనా స్థలం వద్దకు వచ్చేసరికి స్కూటీ అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న విద్యుత్ స్తంభాన్ని వేగంగా ఢీకొట్టింది. ఆ తర్వాత అక్కడ పామాయిల్ తోటకు వేసిన ఫెన్సింగ్ స్తంభాన్ని ఢీకొంది. ఈ ప్రమాదంలో ఇద్దరు యువకులు తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రులను స్థానికులు హుటాహుటీన 108 అంబులెన్స్‌లో ఏలూరు ప్రభుత్వాస్పత్రికి తరలించారు.

జగనన్నే మా భవిష్యత్‌కు బ్రహ్మరథం



వల్లంపట్లలో ప్రజాభిప్రాయాన్ని నమోదు చేస్తున్న ఎమ్మెల్యే తెల్లం బాలరాజు



రామసింగవరంలో లబ్ధిదారులకు పథకాలను వివరిస్తున్న వైఎస్సార్ సీపీ శ్రేణులు



పెదరావిగూడెం సచివాలయ పరిధిలో ఇలా..



శివకాశీపురంలో కరపత్రం అందిస్తున్న దృశ్యం



గూటాలలో జగన్‌కు జై అంటున్న ప్రజలు

టి.నరసాపురం : సంక్షేమ పథకాలు పెద్ద సంఖ్యలో అమలు చేస్తున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి గ్రామీణప్రాంత ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని పోలవరం ఎమ్మెల్యే తెల్లం బాలరాజు అన్నారు. మంగళవారం వల్లంపట్లలో నిర్వహించిన జగనన్నే మా భవిష్యత్, మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమంలో బాలరాజు పాల్గొన్నారు. మండల నాయకులతో కలిసి ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పథకాలను వివరించడంతో పాటు వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. డోర్ స్టిక్కర్‌లను అంటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవరత్నాల ద్వారా అన్నివర్గాల ప్రజలను సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదుకున్నారని వివరించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సామంతపూడి సూర్యనారాయణరాజు, వైఎస్సార్‌సీపీ రైతువిభాగం జిల్లా అధ్యక్షుడు వాసిరెడ్డి మధు, సహకార సంఘం చైర్మన్ కాల్నీడి సుబ్బారావు, ఎంపీటీసీ గాది రాజేంద్రప్రసాద్ రెడ్డి, పార్టీ నాయకులు దాకారపు సూరిబాబు, దోరేపల్లి నరసింహారావు, పులగం వసంతకుమార్‌రెడ్డి, తోట రామారావు, దాసరి రాంబాబు, కాసగాని రామారావు తదితరులు పాల్గొన్నారు.

చింతలపూడి : మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం మండలంలో ముమ్మరంగా కొనసాగుతోంది. చింతలపూడి నగర పంచాయతీ ఆశ్రమం వీధిలో నిర్వహించిన కార్యక్రమంలో పట్టణ వైఎస్సార్ సీపీ కన్వీనర్ కొప్పుల నాగేశ్వరరావు, నగర పంచాయతీ సచివాలయాల కన్వీనర్ ఎస్.దుర్గారావు, సొంతి కన్నబాబు, దారా పేర్రాజు, కొప్పాక నాగు పాల్గొని లబ్ధిదారులకు ప్రభుత్వ పనితీరును వివరించారు.

కొయ్యలగూడెం: గంగవరంలో గ్రామ కన్వీనర్ కంచర్ల సత్యనారాయణ, సచివాలయ కన్వీనర్ కుర్ర నాగబాబుల ఆధ్వర్యంలో ఇంటింటికీ తిరుగుతూ ప్రభుత్వ పనితీరు, పార్టీ పటిష్టతకు చేపట్టాల్సిన సూచనలు సలహాలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. లబ్ధిదారుల సమ్మతితో ఇళ్ల ప్రధాన ద్వారాల జగనన్న స్టిక్కర్లను అతికించారు.

లింగపాలెం : ధర్మాజీగూడెంలో జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం నిర్వహించారు. వైస్ ఎంపీపీ మట్టా సురేష్ బాబు సంక్షేమ పథకాల లబ్ధిపై ప్రజలకు వివరించారు. గ్రామ పార్టీ అధ్యక్షులు మేకల రాజు, నాయకులు ఉప్పలపాటి గోపి, సొంగా సందీప్, కొత్తూరి రమేష్, నూతలపాటి శ్రీను పాల్గొన్నారు.

జంగారెడ్డిగూడెం : పట్టణంలోని 25వ వార్డులో మున్సిపల్ చైర్ పర్సన్ బత్తిన లక్ష్మి, 13వ వార్డులో పార్టీ పట్టణ అధ్యక్షుడు పీపీఎస్ చంద్రరావు జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం నిర్వహించారు. ప్రజలకు సంక్షేమ లబ్ధి పథకాల అమలు వివరించి వచ్చే ఎన్నికల్లో కూడా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా ఆశీర్వదించాలని కోరారు.

ద్వారకాతిరుమల: సీహెచ్.పోతేపల్లి, మద్దులగూడెం, కోడిగూడెం, ఐఎస్.రాఘవాపురం, రామసింగవరం, పంగిడిగూడెం, గుండుగొలనుకుంట, లైన్ గోపాలపురం, బుట్టాయిగూడెం, జి.కొత్తపల్లి గ్రామాల్లో మంగళవారం జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఐఎస్.రాఘవాపురం, రామసింగవరం గ్రామాల్లో జరిగిన కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ ప్రతాపనేని వాసు, సచివాలయాల మండల కన్వీనర్ భోగరాజు చిన్నచిన్ని పాల్గొన్నారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పథకాలను లబ్ధిదారులకు వివరించారు.

వేలేరుపాడు : ప్రజా సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధే ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగుతుందని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ కేసగాని శ్రీనివాస్‌గౌడ్, పేర్కొన్నారు. తాట్కూరుగొమ్ము, శ్రీరాంపురం, శివకాశీపురం, నాగులగూడెం, ఆసుపత్రికాలనీ, చాగరపల్లి, భూదేవిపేట, చిన్నబుర్రతోగు, పెద్దబుర్రతోగు గ్రామాల్లో ,మంగళవారం జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం నిర్వహించారు. ఆయా గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం పనితీరుపై ప్రశ్నలడిగి సమాధానాలు రాబట్టారు.

బుట్టాయగూడెం(జీలుగుమిల్లి) : జీలుగుమిల్లి మండలం కామయ్యపాలెంలో మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. సర్పంచ్ బోడిక భోగేశ్వరరావు, నాయకులు చందా ప్రసాద్ పాల్గొన్నారు.

పోలవరం రూరల్ : గూటాల, జిల్లేళ్లగూడెం గ్రామాల్లో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఎంపీపీ సుంకర వెంకటరెడ్డి, ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు గ్రామాల్లో ఇంటింటికీ తిరిగి సంక్షేమ పథకాల అమలు తీరును వివరించి కరపత్రాలను అందజేశారు. స్టిక్కర్లను కూడా అంటించారు.

కుకునూరు: జగనన్న మా భవిష్యత్ కార్యక్రమం మండల పరిధిలోని అన్ని సచివాలయాల్లో అట్టహాసంగా కొనసాగుతోంది. ప్రజల నుంచి అనూహ్య స్పందన లభిస్తోందని వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షులు కుచ్చర్లపాటి నరసింహరాజు పేర్కొన్నారు. ఎండను సైతం లెక్కచేయకుండా ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి ప్రజల స్పందన తెలుసుకుంటున్నట్లు చెప్పారు.

పేదల అభివృద్ధి జగన్‌తోనే సాధ్యం



అన్నపనేనివారిగూడెం సంక్షేమ పథకాల బ్రోచర్‌ను అందిస్తున్న ఎమ్మెల్యే ఎలీజా



కొమ్ముగూడెంలో ప్రభుత్వ పథకాల లబ్ధిని వివరిస్తున్న ఎమ్మెల్యే బాలరాజు

లింగపాలెం : పేదల అభివృద్ధి సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డితోనే సాధ్యమని చింతలపూడి ఎమ్మెల్యే ఉన్నమట్ల ఎలీజా అన్నారు. లింగపాలెం మండలం అన్నపనేనివారిగూడెంలో మంగళవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం రెండోవ రోజు నిర్వహించారు. ఎమ్మెల్యే ఎలీజా, స్థానిక సర్పంచ్ దొడ్డిగర్ల రవీంద్ర పార్టీనాయకులతో కలసి గ్రామంలో ఇంటింటికీ వెళ్లి ఏమైనా సమస్యలు ఉన్నాయా, ప్రభుత్వ పథకాలు సక్రమంగా అందుతున్నాయా, పథకాలకు ఇంకా ఎవరైనా అర్హులు ఉన్నారా, అన్న విషయాలను నేరుగా ప్రజలను ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో రాష్ట్ర లేబర్ వెల్ఫేర్ బోర్డు వైస్ చైర్మన్ దయాల నవీన్‌బాబు, వైస్ ఎంపీపీ మట్టా సురేష్, పార్టీ మండల ముఖ్యనేత మునునూరి వెంకటేశ్వరరావు, మండల సచివాలయాల ఇన్‌చార్జి అన్నపనేని శాంతరావు, మార్కెట్ యార్డు డైరెక్టర్ కుప్పాల రామకష్ణ, తదితరులు పాల్గొన్నారు.

బుట్టాయగూడెం : కులమతాలు, రాజకీయాలు, అవినీతికి తావులేకుండా రాష్ట్రంలో సంక్షేమ పాలన సాగిస్తూ నాయకులు, కార్యకర్తలు తలెత్తుకుని తిరిగే పరిస్థితిని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కల్పించారని ఎమ్మెల్యే తెల్లం బాలరాజు అన్నారు. బుట్టాయగూడెం మండలం కొమ్ముగూడెంలో మంగళవారం సాయంత్రం గడపగడపకు మన ప్రభుత్వం, మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రతి ఇంటింటికీ తిరిగి ప్రభుత్వ పథకాల తీరును అడిగి తెలుసుకున్నారు. అలాగే జగనన్న స్టిక్కర్‌లను ఇంటి గుమ్మాలకు అంటించారు. కార్యక్రమంలో ఎంపీపీ కారం శాంతి, వైస్ ఎంపీపీలు కుక్కల వరలక్ష్మి, గగ్గులోతు మోహన్‌రావు, జెడ్పీటీసీ మొడియం రామతులసి, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాల తనిఖీ

బుట్టాయగూడెం : అంగన్‌వాడీ కేంద్రాల్లో గర్భవతులు, బాలింతలు, పిల్లలకు సక్రమంగా పౌష్టికాహారం అందించేలా అంగన్‌వాడీ కార్యకర్తలు కృషి చేయాలని స్త్రీ శిశు సంక్షేమ శాఖ రీజినల్ కోఆర్డినేటర్ వందనపు సాయిబాల పద్మ అన్నారు. ఆమె మంగళవారం జీలుగుమిల్లి మండలంలో పర్యటించారు. ఈ సందర్భంగా పలు అంగన్‌వాడీ కేంద్రాలను తనిఖీ చేశారు. రిజిస్టర్‌లను పరిశీలించి నిత్యవసర సరుకుల స్టాక్ వివరాలను అంగన్‌వాడీ కార్యకర్తలను అడిగి తెలుసుకున్నారు.

జగన్ పొత్తు రాష్ట్ర ప్రజలతోనే



మహిళలకు ఆసరా చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే బాలరాజు

టి.నరసాపురం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి పొత్తు రాష్ట్ర ప్రజలతోనే అని పోలవరం ఎమ్మెల్యే తెల్లం బాలరాజు అన్నారు. మంగళవారం టి.నరసాపురం ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో జరిగిన ఆసరా చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలోని అన్ని పార్టీలను టీడీపీ పోగుచేసుకుంటుందని, వచ్చే ఎన్నికల్లో జగన్‌మోహన్‌రెడ్డికి పొత్తు రాష్ట్ర ప్రజలతోను, ఆడపడుచులతోనే ఉంటుందని అన్నారు. నియోజకవర్గంలో గత మూడు దఫాలుగా 56వేల మందికి 132కోట్ల రూపాయలను ఆసరా పథకం కింద అందించి మహిళలకు అండగా నిలిచారని పేర్కొన్నారు. ఈ పథకంలో మండలంలోని 1194 సంఘాలకు చెందిన 11,940 మంది లబ్ధిదారులకు రూ. 10,79,13,408 చెక్కును మహిళలకు అందజేశారు. అనంతరం ఈ కార్యక్రమంలో మహాత్మా జ్యోతిబా పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. మహిళలు జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ దారబోయిన లక్ష్మి, వైస్ ఎంపీపీ బుర్ల దివ్యభారతి, జెడ్పీటీసీ సామంతపూడి బాలసూర్యనారాయణరాజు, టి.నరసాపురం సర్పంచ్ సునంద, సహకార సంఘాల చైర్మన్‌లు దేవరపల్లి ముత్తయ్య, వాసిరెడ్డి మధు, కాల్నీడి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ కంటి వెలుగు పేదలకు వరం

టి.నరసాపురం : వైఎస్సార్ కంటి వెలుగు కార్యక్రమం పేద వృద్ధులకు ఒక వరమని పోలవరం ఎమ్మెల్యే తెల్లం బాలరాజు అన్నారు. మండలంలోని వల్లంపట్లలో గ్రామంలో మంగళవారం కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుత కంటి వెలుగు పథకం గ్రామీణ పేదలకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు.

బుట్టాయగూడెం : సామాజిక న్యాయం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డితోనే సాధ్యమని ఎమ్మెల్యే తెల్లం బాలరాజు అన్నారు. మండలంలోని కొమ్ముగూడెంలో మంగళవారం సాయంత్రం జ్యోతీరావు పూలే జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.